వాషింగ్టన్ తెలుగు సమితి

# తెలుగు వాణి

## నందన నామ సంవత్సర సంచిక - 2012



# WATS 2012 కార్య వర్గం

అధ్యక్షుడు /President



హరనాధ్ యక్కలి
Haranadh Yakkali

ఉపాధ్యక్షుడు /Vice President



వందన ప్రసాద్
Vandana Prasad

కార్యదర్శి /General Secretary



మధు కవి కొండల
Madhu Kavi Kondala

సాంస్కృతిక కార్యదర్శి/Cultural Secretary



సతీష్ దర్భ/Satish Darbha

కోశాధికారి /Treasurer



ప్రదీప్ కన్నెగంటి
Pradeep Kanneganti

తెలుగుబడి కార్యదర్శి/Telugu Badi Coordinator



మూర్తి గొర్తి
Murthy Gorti

సాహిత్య కార్యదర్శి/Literary coordinator



అనంతరామ్ చదలవాడ
Anantharam Chadalavada

వెబ్ గురు /Webmaster



వంశీ కంచరకుంట్ల/Vamshi Kancharakuntla

స్వాగత **వందనం** నందన వత్సర యుగాదికి
ధరను **హరితం** చేసిన **సతీశు**ని గంగకు
**మధుర వంశి**ని బోలు కోకిల గానములకు
**ప్రదీప**మీ పండుగ **అనంత** సుఖములకు
స్ఫూర్తి నిడు వసంత**మూర్తి** ఇది కవులకు
వందనం వందనం నందన నామ ఉగాదికి

*- మూర్తి గొర్తి*

# ఈ సంచికలో






తిరుమల ప్రభాత సేవాంజలి (4)
ప్రణవ్ మేళ్లచెరువు





(5)అస్తమించని సూర్యుడు—అభినవ పోతన
దేవరాజు సాంబమూర్తి





జన్య—లైఫ్ అబౌండ్ (పాటలు) (7)
విశ్వామిత్ర





(11) బాబోయ్ పిక్నిక్ - కథ
సూనృత

WATS—10 year history (18)





(31) కవితా వల్లరి





2012 రాశి ఫలాలు (28)


**Cartoons Credit: Telugu Naadi magazine**

## మర్యాదగా మాట్లాడమ్మాయ్



పల్లెటూరి నుండి పట్నానికి కాపురానికి వచ్చిన మంగతాయారు ఏదో పనుండి తొలిసారిగా వాళ్లాయన ఆఫీసుకి ఫోన్ చేసింది.

"ఏవండి, కాస్త మా ఆయన్ని పిలుస్తారా?"

"నెంబర్ ప్లీజ్," ఇంటర్‌కమ్ నెంబరు కోసం మర్యాదగా అడిగింది రిసెప్షనిస్టు మిస్ రోజీ.

"నీ బొంద! నాకేమన్నా పదిమంది మొగుళ్లనుకున్నావా?" కయ్యిమంది తాయారు.

## నథింగ్ టు వర్రీ



విధి వంచించింది సినిమా షూటింగ్ జరుగుతోంది. డైరెక్టర్ పిచ్చేశ్వర్రావు హీరో దేవాంత్‌కు సూచనలిస్తూ, "మీరిప్పుడు 100 అడుగుల లోతున్న ఈ బావిలోకి దూకాలి. డూపు లేదు," అన్నాడు.

"సార్, నాకు ఈత రాదండి," కంగారుపడ్డాడు దేవాంతక్.

"నీకంత కంగారక్కర్లేదు. ఈ బావిలో నీళ్ళు లేవులే," నవ్వుతూ చెప్పి "షాట్ రెడీ, యాక్షన్" అంటూ అరిచాడు పిచ్చేశ్వర్రావు.

# తిరుమల ప్రభాత సేవాంజలి

ప్రణవ్ మేళ్ళచెరువు



అదిగో శ్రీవారి సేవకి సమయం ఆసన్నమైంది! శ్రీ జీయం గారు, మరియు గొల్లవాడు తాళాలతో వస్తున్నారు. అదిగో వేదపండితులు! జీయంగారు వారు, ఏకాంగి వారు, మరియు గొల్ల వాడు మెల్ల మెల్లగా స్వామి వారి ఆలయ బంగారు వాకిలి కి చేరుకొన్నారు. ఈ బంగారు ద్వారము పై దశావతారాలు ఎంతో దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. భలే, భలే! కౌసల్యా సుప్రజా రామ, పూర్వా సంధ్యా ప్రవర్తతే! ఉత్తిష్ట నరసశార్ధులా, కర్తవ్యం దైవమాహ్నికం! వేదపండితులు సుప్రభాతం, స్తోత్రం, ప్రవత్తి, మంగళాశాసనాన్ని చదువుతూ శ్రీవారిని మేలు కొలుపుతారు. లోపల, శయనమండపం లో శ్రీ భోగ శ్రీనివాస మూర్తిని మేలుకొలిపి, ప్రధానార్చకుడు ఆ మూర్తిని  శ్రీవారి మూలవిగ్రహానికి ఎడమ వైపు ఆ ముందు రోజు రాత్రి జరిగిన ఏకాంత సేవలో భాగంగా, బ్రహ్మ తీర్ధాన్ని ఒక వెండి గిన్నె లోకి పోసుకొంటారు. ఈ బ్రహ్మ తీర్ధానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. తర తరాలుగా, ప్రతి రాత్రి వెంగమాంబ వారి ముత్యాల హారతి అనంతరం, బ్రహ్మ దేవుడు స్వయం వక్తమై శ్రీ వారికి ఆరాధన నిర్వహిస్తారని ఒక నమ్మకం. అందువల్ల, ఈ తీర్ధాన్ని ప్రతి నిత్యం భక్తులకు పంచుతారు. పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు, ఇలాచి, లవంగాలు తో తయారుచేసిన ఈ మిశ్రమాన్ని ఎవరైనా స్వీకరిస్తే, వారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది అని పెద్దలు చెపుతారు. అదిగో, తెర తొలిగించారు! రండి, మనము గూడ శ్రీ వారి విశ్వరూప సుందర్శనాన్ని పొందుదాము.

!!! ఓం నమో వేంకటేశాయ !!!

# అస్తమించని సూర్యుడు – అభినవ పోతన

దేవరాజు సాంబమూర్తి, చెన్నూర్, అదిలాబాద్ జిల్లా



అతడొక అచ్చమైన తెలుగు జాతిరత్నం. ప్రతిభ గల కవి. మసక బారని తెలుగు వెలుగు. ఉత్తమ కవిత అతని అంతరంగం. ప్రబంధ కవులందరూ అతని ఆదర్శం. వృత్తిలోను, ప్రవృత్తిలోను ఈ మహాకవి పోతన్నను బోలిన అభినవ పోతన. కలం ఎత్తి రచించినా గళం విప్పి కవితా గానం చేసినా, తనదైన పలుకు పసందుతో, తనదైన శైలి విన్యాసంతో నేటి యువతరం వారిని అలముకొన్న మరపు తెరిపించే సాహిత్య జారుషం వానమామలై వరదాచార్యుల వారిది. ఖండకావ్యం, మహాకావ్యం, హరికథ, బుర్రకథ, ఇత్యాది బహువిధ రచనల గావించిన కళాతపస్వి ఆయన. సంస్కృత భాషా సగంధుడై సంస్కారం సంతకించుకొన్న సాధుయశుడాయన. ఆయన సంస్కారం వచనంతోనే కాదు; వర్తనంలోనూ వ్యక్తమౌతుంది. కోకిలకు గానం వలె ఈ కవికి కవిత్వం సహజంగా అబ్బిన కళ. ఒక సారస్వతస్రష్టగా ఆయన పరాక్రమించిన ఆనాటి సాహిత్య ప్రపంచం ఎట్టిదో తెలిసికోనడం ఎంతో అవసరం. ఆ మహా కవితో పరిచయం పన్నీటి జల్లు. ఆయనతో చెలికారం మేలిమి బంగారం.

ఆంధ్ర కవి పండితాళికి ఆంధ్రావళికి చిరపరిచితులైన వరదాచార్యులు వరంగల్ జిల్లా లోని మడికొండలోని ఒక విద్వత్కుటుంబంలో జన్మించారు. వివాహానంతరం, తమ పూర్వజుల జన్మస్థలమైన చెన్నూరు లో స్థిరపడ్డారు. తండ్రిగారి బహుముఖపాండితి, అగ్రజుల సాహచర్యం అతనిని సంస్కృతాంధ్ర భాషాధ్యయానానికి పురిగొల్పాయి.

ఈ మహాకవికి 8వ యేట ఉపనయనంతో పాటు శ్రీ రామతారక మంత్రోపదేశం పద మూడవ యేట శ్రీ వాగేశ్వరీ మహామంత్రోపదేశం సమకూరాయి. అప్పటినుండి ఆయన మడికొండ సమీపాన గల మెట్టగుట్టపై గల గుళ్ళలో గుండాలలో కొంత కాలం నియమ నిష్టలతో, తాను స్వీకరించిన వాగీశ్వరీ మహామంత్రాన్ని జపించి సిద్ధిపొందారు. పరిణామంగా అతనిలో విద్యా విజ్ఞానజిజ్ఞాసలు పెల్లుచిలికాయి. క్రమంగా అతనిలో కవితాధార వెల్లి విరిసింది. మెలమెల్లగా అతని హృదయాలయంలో ఒదిగి యున్న కవితా విహంగం రెక్కలు విప్పి విశాల వియుత్తలంలోకి ఎగిసిపోయింది. వింతగతుల విహరించి కమ్మని కవితా సుధలను కురిపించింది.

లబ్ధప్రతిష్ఠులైన వరదాచార్యులు రచించిన కావ్యాలలో పోతన చరిత్రము అతనిని అభినవపోతనగా ప్రపంచానికి పరిచయం చేసిన మహాకావ్యం. మహాకావ్యంలో ఆచార్యుల వారు శబ్దంతో పఠితల చెవులు బట్టి ఆడిస్తాడు. అర్థంతో హృదయాన్ని బట్టి ఊగిస్తాడు. శబ్ద సంగీతం వీరి కవితకు లాస్య నేర్పింది. అర్థ గౌరవం వీరి కవితకు అభినయం నేర్పింది. ఇట్టి గుణ సంపద వల్లనే వీరి కవిత వేదంలా వినిపిస్తుంది. వీరి కవితలో అడుగడుగునా కనిపించే గుణం సార్వకాలీన సత్య బోధ.

(continued next page)

ఈ మహాకవి పద్యం వ్రాసినా పాట వ్రాసినా, అది మొదలు శ్రవణానందమొనర్చి పిదప తేనే  సోనట్లు రుచి చూపి తరువాత హృదయ కుహరంలో ప్రవేశించి అవ్యక్తమైన ఆనందాన్ని అందిస్తుంది.

సుధాతరంగితాలైన సంస్కృత పదనిర్ఝరులను, కపురపు పలుకులవంటి కలకాండ చిలుకలను బోలిన జాను తెనుగునుడులను, చిత్తదీపకములైన శబ్దాలంకారములను గుత్తకాగోన్నారా, ఈ మహాకవి అని అనిపిస్తుంది.  ఆ మహాకవి తాను ఏ సాహిత్య ప్రక్రియను చేపట్టినా,  వస్తువర్ణనతో అలంకారాన్ని రామణీయకతను జోడించి గణబద్ధం  చేస్తూ అందు సంగీతత్వాన్ని చొప్పించడం ఆయన రచనలో గల ప్రత్యేకత. సమకాలీన సాహిత్య ప్రక్రియలలో వీరి పద్యం అత్యంత హృద్యంగా ఉంటుంది. మావిగున్నను వర్ణించినా, వారు మాలవల్లేను చిత్రించినా, శాంతిగీతిని బోధించినా, వసంత శోభను కీర్తించినా వారి వర్ణన అపూర్వంగా ఉంటుంది.

తెలుగు భాష ప్రపంచంలో ఉన్నంత కాలం వరదాచార్యుల కవిత సజీవంగా నిలిచి యుండగలదనుటలో ఎట్టి సందేహం లేదు.

TIARA, The Boutique

Web - fb.com/TiaraTheBoutique

Phone  #: (206) 883-6876

Apna Bazar
Fresh Produce • Groceries • Chaat • Movies

Spacious Shopping / Friendly Service.
Convenient locations in Bellevue & Bothell.  Ample parking space.



Large selection of Spices,
Fresh Vegetables, Frozen Products, Everyday Snack's & more.

BELLEVUE
2245, 148th Ave. NE, Bellevue, WA - 98007
Phone : 425 644 6887,
Email : apnabazarbellevue@hotmail.com

BOTHELL
( Chaat Available in only Bothell Store)
20710, Bothell Everett Highway,
Bothell, WA - 98012 Phone : 425 485 9900
Email : apnabazarbothell@live.com

SAMMAMISH
516, 228th Ave NE,
Sammamish, WA- 98074,Phone : 425 868 0900
Email : apnabazarsammamish@live.com

Come visit us - We hope you enjoy the experience.

# జన్య- లైఫ్ అబౌండ్ (పాటలు)

విశ్వామిత్ర (viswamitra@gmail.com)



## ఒంటరిగా

ఊహల్లో చేరి నన్ను ఊరించకే
కళ్ళలో కదలాడి మనసు కదిలించకే
ఒంటరిగా ఉన్నాను, జంట కోరుతున్నాను
నాకెదురు పడక నన్ను విసిగించకే

నాతో వస్తావని నే కోరుతున్నాను
నాతో ఉంటావని నేనాశపడ్డాను
ఒంటరిగా ఉన్నాను, జంట కోరుతున్నాను
నీ అడుగులో అడుగునై నే సాగుతున్నాను

మన కోసం ఈ పాట రాసుకున్నాను
నీతో పాడాలని నే వేచియున్నాను
ఒంటరిగా ఉన్నాను, జంట కోరుతున్నాను
మనయిద్దరి సంగీతం నే పాడుకుంటాను

## దోబూచులాట

దోబూచులాట ఆడకే దేవి
వచ్చాను నీ వెంట నిను కోరి
పక్కకు తోసి, మనసును దోచి
ఇబ్బంది పెట్టకే చకోరి

కళ్ళతో వెంటనే కట్టేసి
చూపులతో గట్టిగా చుట్టేసి
నవ్వుల పరువును పరిచేసి
ఊహాలతో నన్ను వాటేసి

దోబూచులాట ...

కొంగు నీతో ముడి వేసి
మనసులు రెండు జత చేసి
చేతిలో చెయ్యి మెల్లిగా వేసి
తోడు రావే నడిచేసి

దోబూచులాట ...

(continued next page)



# చీర



నడుమును చుట్టుకోనా, మనసుని హత్తుకోనా
అల్లరి మానుకోనా, పిన్నులు గుచ్చుకోనా
గంజిని పుచ్చుకోనా, వానకి గొడుగు కానా
ఎండకు నీడనీనా, రాతిరి విడిచిపోనా

గిన్నెలు వేడి కాన, వాటిని దించి పోనా
కన్నీళ్ళు కారుతున్న, వెంటనే తుడవ లేనా
వానలు వరదలైన, పైపైకి కదలలేనా
కూరల సంచి లేన, ముడేస్తే మూట కానా

అందాలు చూపలేనా బంధాలు కలపలేనా
పంఖాలు లేకపోయిన, బదులుగ గాలినీనా
పిల్లలు భోంచేస్తే, మూతులు తుడిచి పోనా
కాలికి దెబ్బలైన, కట్లన్నీ కట్టి పోనా
అలిగితే భార్యకైన, కంచి పట్టు చీర కానా?




John L. Scott REAL ESTATE

**A realtor who strives hard to provide professional service while maintaining highest morals, values and integrity.**

*"If you are pleased with my service, the greatest compliment I can earn is your referral!" -- Lakshmi Ram*

ABR

Presidents GOLD 2007

REAL ESTATE AGENT 2010 FIVE STAR OVERALL SATISFACTION

REAL ESTATE AGENT 2009 FIVE STAR OVERALL SATISFACTION

REAL ESTATE AGENT 2008 FIVE STAR BEST IN CLIENT SATISFACTION

**Lakshmi Ram**

Mobile: (425) 829-4416
Ph: (425) 369-6240; Fax: (425) 391-8465
e-mail: lakshmiram@johnlscott.com
1700, NW Gilman Blvd #300, Issaquah, WA 98027

# వాషింగ్టన్ తెలుగు సమితి

## Washington Telugu Samithi (WATS)

**Preserve and promote cherishing Telugu culture**

***Would you like to be part of Telugu community? Register at http://www.watsweb.org.***
***Contact us at board@watsweb.org to involve in Telugu cultural events***

## WATS Telugu Badi దేశ భాషలందు తెలుగు లెస్స

***Teaching Telugu Language at International standards, using modern tools and techniques, with community support and participation.***

**Telugu Badi locations are at Redmond, Sammamish, and Bothell.**
**Contact us at TeluguBadi@watsweb.org for more information**



**తెలుగుబడి 2010-2011 వత్సరాంతోత్సవము**



## తెలుగు బడి 2011-2012 ఉపాధ్యాయులు

ఎడమ నుంచి కుడి:మాధవి గురజాల, దేవకి తాడేపల్లి, అరుణ రెడ్డి, కుమార్ శిష్ట, మూర్తి గొర్తి, లక్ష్మి వంటేరు, మనోహర్ వంటేరు, హను పిన్నంరాజు

# కదలి రండి భాష నరయగా!

## పద్యములు — మూర్తి గొర్తి

కం|| *కొలువుల జెరబడి నలుగుచు*
*బలు యాశల వెన్నాడుచు మరచిరి తెల్గుస్*
*బలువురకట కరువాయెను*
*తెలుగు పలుకు మరుగాయెను తెలుగు విభవముల్*

కం|| *తెలుగును మన బాలలు కడు*
*సులువుగ నేర్వగ బలుకుల జిరుతలు చెలువౌ*
*చిలుకల తలపింపగ పలు*
*నెలవుల మన సమితి బెట్టె నింపున బడులస్*

కం|| *శనివారము వేదాలయ*
*మున, హిందు ముకుందదేవ మందిరములు రెం*
*టను రవి వారము, నడచును*
*మన బడులిక కదలి రండి భాష నరయగా!*

# బాబోయ్ పిక్నిక్

సూనృత

రేఖా" వీధిలోనుండే భార్యని పెద్దగా పిలుస్తూ హడావిడిగా వచ్చేడు గిరి. అతన్ని తెలిసిన స్నేహితులంతా గిరిని 'హడావిడి గిరి' అని పిలుస్తుంటారు సరదాగా. 'ఏమిటండీ అంత హడావిడి' వంటింట్లోంచి భార్యామణి చేతులు తుడుచు కుంటూ అంటూ వచ్చింది. 'రేపు వచ్చే ఆదివారం మనం గ్రేట్ పిక్నిక్ స్పాట్ కైలాసగిరికి వెళ్ళబోతున్నామోయ్. చాలా బాగుంటుందట. మావాళ్ళు ఈమధ్య వెళ్ళొచ్చేరు. ఇవాళ ఆఫీసులో మా రవికి వచ్చింది ఈ ఐడియా. ఈ మధ్య మేము ఆఫీసు పిక్నిక్ 'సాగరగిరి' కి వెళ్ళినప్పట్నుంచి 'భార్యలు మమ్మల్నె క్కడికీ తీసుకెళ్ళటం లేదని సాధిస్తున్నారట' అంటూ భార్యని కొంటెగా చూస్తూ, 'అందరూ నావంటి అదృష్టవంతులుంటారా మరి' అన్నాడు భార్య కళ్ళలోకి చూస్తూ. 'ఇదేమిటి బాబోయ్, ములగ చెట్టెక్కించేస్తున్నారు. దిగలేక నా కాళ్ళు విరుగుతాయి కానీ అసలు సంగతి చెప్పండి' అంది రేఖ ఎంతో ఉత్సాహంగా. 'ఆగవోయ్ పాయింటుకి వచ్చేస్తున్నా. ఇవాళ లంచ్ లో రవి వాడి భార్య సంగతి చెప్పగానే, ఒకరొకరే తమకీ అదే గొడవ ఇంట్లో అయిందని చెప్పేరు. ఫైనల్ గా నేనొక్కడ్నే ఇంట్లో గోల లేనివాణ్ణి. మొదట పదిమందిమి కలిసి వెళ్దామని అనుకున్నాం కానీ ఎవరికారణాలు వాళ్ళకుండి డ్రాప్ అయిపోయేరంతా. ఫైనల్ గా రవి, నేను పిక్నిక్ కి ఫేమిలీస్ తో వెళ్దామనుకున్నాము. అందుకని నీవు, నేను, హరి (గిరి తమ్ముడు 18సం. వీళ్ళవద్ద వుండి చదువుకుంటున్నాడు) మన 14నెలల ముద్దులమూట ధృతితో, ఆదివారం ఉదయం 7గంటలకల్లా బయల్దేరి మనకి వాళ్ళకి మిడ్ పాయింట్ గా వుంటుందని, ద్వారకానగర్ జంక్షన్ వద్ద కలుద్దామనుకున్నాం. ఇది ఒక పాట్ లక్ వంటిది. కనుక సులువుగా వుండేది ఏమయినా చేసి తీసుకెళ్తే సరి.'అన్నాడు. వెంటనే రేఖ అందుకుని,'సరే కానీ రవి, గౌరి, మనం ముగ్గురం, వాళ్ళ ఏడాది పాప శృతి, మన ధృతి, ఏమి సందడిగా వుంటుంది?' అంది. 'అయితే పిక్నిక్ వద్దా?' అన్నాడు గిరి. 'క్రితం సారి మద్రాస్ మా వాళ్ళింటికి వెళ్ళినప్పుడు ఎంత చక్కగా మా ఇద్దరక్కలు, వాళ్ళ ఫ్రెండ్, మా అన్నయ్యమొత్తం నాలుగు ఫామిలీస్ తో కలిసి వెళ్ళేం కదా. తలో ఐటమ్ చొప్పున బ్రేక్ ఫాస్ట్ కి ఉప్మా ఒకరు, ఒకరు చక్రపొంగలి స్వీట్, మిగతావారు పులిహోర, దద్ధ్యోజనం చేసి తెచ్చేరు. సాయంత్రం వెళ్ళేటప్పుడు మిగిలినవి తిని, ఖాళీ బాక్సులతో సాయంత్రం 5గం. లకు వెనక్కి వచ్చేము, గుర్తు లేదూ?' అంది రేఖ. 'ఎలా మరిచిపోగలను చెప్పు, ఆ మామిడిచెట్ల తోపులో భోజనాలు, రకరకాల ఆటలు, అన్త్యాక్షరి, ఓహ్, సరదాగా గడపడం మీవాళ్ళకి తెలిసి నట్లు చాలమందికి తెలియదోయ్' అన్నాడు విప్పారిన ముఖంతో పాత జ్ఞాపకాలు నెమరుకు రాగా. 'యిప్పుడూ అలాగే ఎంజాయ్ చేద్దామండీ. తేడా అల్లా అప్పుడు మావాళ్లు, యిప్పుడు మనవాళ్ళు, అంతే. మీ బావగార్లి ద్దరికీ ఫోన్ చేసి, మన పిక్నిక్ సంగతి చెప్పి, కుటుంబాలతో రమ్మనండి. ఉమక్క, బావ, నలుగురు పిల్లలు, రమక్క, బావ, ఇద్దరు పిల్లలు, మనం ముగ్గురు, రవి, గౌరి కలిసి 15మంది, మన ధృతి, శృతి, మొత్తం అన్నీ వయసుల పిల్లలతో చాలా సరదాగా వుంటుంది.' అంది రమ ఉత్సాహంతో. 'ఓకే, హరీ, ఫోన్లో బావలింట్లో వున్నారేమో కనుక్కో' అని వెంటనే కార్యరంగం లోకి దిగేడు గిరి.

పరుగెత్తివెళ్లి ఫోన్ డయల్ చేసి అన్నకిచ్చేడు హరి రెట్టించిన ఉత్సాహంతో. అవతలనుండి 'హలో'అని వినగానే హుషారుగా 'బావా, ఎలావున్నారు మీరంతా' అని యోగక్షేమాలు అయేక పిక్నిక్ సంగతి చెప్పేడు గిరి. ఉమ భర్త రాజేష్ సంతోషంగా విజిల్ వేసేడు. 'అల్ రైట్ బామ్మరిదీ, నీ లిస్ట్ కి మమ్మల్ని కలిపేయి. ఏమేమి చేయాలో మీ అక్కకు చెప్పు, రేఖని మాత్రం ఇబ్బంది పెట్టకు. పిక్నిక్ పేరు వినగానే పరుగున వచ్చిందిదిగో నా సతీతిలకం' అంటూ భార్య చేతికిచ్చేడు ఫోన్. 'అక్కా ' అని ఏదో చెప్పబోయిన తమ్ముడితో' నేనిక్కడే వుండి అంతా విన్నానురా గిరి. ఇవాళ శుక్రవారం. ఎల్లుండి పిక్నిక్ అన్న మాట. ఉదయం 8గం. కి మీరు మా ఇంటికి రండి. రమ,ఆనంద్, పిల్లల్ని ఆ టైముకి రమ్మంటాను. యిక్కడ అందరం టిఫిన్ చేసి 9గం.కి బయల్దేరిపోతే సాయంత్రం దాకా అన్నీ తిరిగి బీచ్ కూడా చూసి వెనక్కి వచ్చేద్దాము. ఈ మధ్య మన 'విశాఖ' ఎంత గ్రేట్ గా తయారయిందని. మనం మాత్రం ఎక్కడికి వెళ్లడం లేదు. ధనుర్మాసం కదా అందుకని నేను పొంగలి, పులిహోర, పెరుగన్నం, స్వీట్ తెస్తాను. రమ ఉప్మావో, ఇడ్లీవో పొద్దున్న టిఫిన్ కి చేసి

తెమ్మంటాను. రేఖని మాత్రం ఏమి శ్రమ పడొద్దను చంటిపిల్ల, మళ్ళీ గర్భవతి కూడాను. తాను తెచ్చినా మేము ఒప్పుకోమని చెప్పు.' అంది. సరే అని ఫోన్ పెట్టేసేడు గిరి. ఇంతలో ఆనంద్ క్షేమసమాచారాలు విచారించడానికి ఫోన్ చేసేడు గిరికి. తానే చేద్దామను కుంటున్నానని చెప్పి పిక్నిక్ ప్రస్తావన తెచ్చేడు గిరి. 'షూర్. మేము నలుగురం గ్యారంటీ అని, అక్కడే ఆతృతగా తమ్ముడి తో మాట్లాడడానికి వేచి వున్న భార్య రమకి ఫోన్ ఇచ్చేడు. ఆమె కూడా ఉమ లాగే తమిద్దరం రేఖ కన్న పెద్దవాళ్ళమని, చంటి పిల్లల బాధ్యత లేదు కనుక ఆ రోజు మొత్తం మూడు పూటలకి కావలసిన భోజనపదార్ధాలన్నీ 15 మందికి వండి తెస్తామని చెప్పింది. ఉమ ఇంట్లో తామంతా 7-40 కల్లా వుంటామని చెప్పింది. చాలా సంతోషంగా గిరి ఫీలయేడు. రేఖ అక్కలు వస్తే తప్ప సరదా లేదని రమ్మన్నందుకు, అక్కలు రేఖ పట్ల చూపించిన అభిమానం, కన్సర్న్ కి తెగ మురిసి పోయేడు. బావలు రేఖని శ్రమ పెట్టవద్దన్న సంగతి, అక్కలు చేయవద్దని, తామేమి తెస్తామన్నారో రేఖకి, హరికి వివరించి, వుట్టి చేతులతో వెళ్ళకుండా ఫ్రూట్స్ తీసుకెళ్దామని భార్యకి నచ్చచెప్పేడు గిరి. అందరూ ఉమక్క ఇంట్లో కలవడానికి ప్లాన్ వేసిన సంగతి చెప్పి, ఆదివారం ఉదయం 7-30 బస్ లోబయల్దేరితే కొత్తరోడ్లో వున్నఉమక్క ఇంటికి 8గం. లోపే చేరతామని చెప్పేడు గిరి భార్యకి.

అక్కడే వుండి అంతా వింటున్న హరి, 'అన్నయ్యా, అసలు బస్ లో ఎందుకు వెళ్ళటం? వదినకు పాపతో బస్ లో  వెళ్ళడం శ్రమ కనుక మీరు పాపతో నీ స్కూటర్ మీద డైరెక్ట్ గా 'కైలాసగిరి' కి వెళ్ళిపొండి. నేను బస్ మీద ఉమక్క ఇంటికి వెళ్ళి వాళ్లందరితో కలిసి వస్తాను' అన్నాడు. 'అలాగెందుకు లేరా, మీ వదిన వొప్పుకోదు.' అన్న గిరితో, 'ఇంకా నయం. అందరం కలిసి వెళ్దామనుకుని మళ్ళీ స్కూటర్ ఏమిటి హరీ. సరదాగా ముగ్గురం బస్ లో వెళ్దాం' అంది రేఖ. తమ ప్లానంతా రవికి ఫోన్ లో చెప్పి, తాము అక్కలతో, వాళ్ళ కుటుంబాలతో  కలిసి కైలాసగిరి 9-30 కంతా చేరతామని, ఆ టైముకి రవిని, భార్య, వాళ్ళ పాపతో  డైరెక్ట్ గా అక్కడకు స్కూటర్ మీద వచ్చేయమని  చెప్పేడు గిరి. పర్ఫెక్ట్ ప్లాన్ అని మెచ్చుకున్నాడు రవి. ఉమ ,రమల మాటలు నమ్మిన గిరి తననేమీ చేయవద్దనిచెప్పినా, ఒకే వూళ్ళో వుండడం వలన, పెళ్ళయిన ఆ రెండేళ్లలో వాళ్ళని బాగా ఎరిగిన రేఖ తలకి 6 చొప్పున లెక్క వేసి, ముందు రోజే భర్త ఇంట్లో లేని టైములో  100 పూరీలు, వాటికి తగ్గ కూర, జామ్ అన్నీచేసి, జాగ్రత్తగా విడివిడిగా బాక్సులలో ప్యాక్ చేసింది. రాత్రి తాను తెచ్చిన ఫ్రూట్స్ పిక్నిక్ సామాను వద్ద పెడుతూ ఆ బాక్సులన్నీ చూసిన గిరి అనవసర శ్రమ పడిందని, అక్కలు తాము వద్దన్నా చేసినందుకు నొచ్చుకుంటారని చెప్పి,  భార్యని కోప్పడ్డాడు. హరి మాత్రం వదినని సపోర్ట్ చేస్తూ వాళ్ళు తెచ్చినప్పుడు మాట చూద్దాం లే అన్నాడు. గిరి, 'నోర్ముయ్యి, వాళ్ళు మన అక్కలు జోక్ చేయటానికి' అన్నాడు మంద లిస్తూ తమ్ముడ్ని. రేఖ నవ్వి వూరుకుంది.

అందరూ సరదాగా ఎదురుచూస్తున్న ఆదివారం రానే వచ్చింది. వుదయం 5గం. కి లేచి రేఖ ఇడ్లీ, చట్నీ చేసింది. ముగ్గురు కడుపు నిండా టిఫిన్ తిని కాఫీలు త్రాగి, ప్లాన్ ప్రకారం ఉమ ఇంటికి ఆటో లో 7-50 కి చేరేరు. భర్తకి అర్జెంట్ గా అతని ఫ్రెండ్ తో అరకు వెళ్ళాల్సివచ్చిందని, తను, పిల్లలు ఒక్క అరగంటలో రెడీ అని, వాళ్ళని కూర్చోమని, రేఖని కూతురికి జడ అల్లమని పురమాయించి స్నానానికి వెళ్లింది ఉమ. ఇంతలో ప్రక్క వీధిలో వున్న రమ, పిల్లలు ఉమ ఇంటికి చేరేరు. బావ ఏడీ అని అడిగిన తమ్ముళ్ళకి, భర్త ఆఫీసుకి అనుకోకుండా వెళ్ళాల్సివచ్చిందని, మానేద్దామంటే పిల్లలు తెగ గొడవ చేయటం వలన వచ్చేనని చెప్పింది రమ. ఉమ పిల్లలు, రమ పిల్లలు అంతా 16-12 మధ్య వయసు వాళ్లు. ఏమి తెస్తున్నావని అడిగిన అక్కకు తన ఆకలికు అంతు లేదని, పిల్లలకి పప్పు అన్నం, ఇడ్లీ, రొట్టెలు చెప్పిన రమ మాటలు విని గతుక్కుమంది, ఒక్క మనిషి టిఫిన్ గా తినడానికి సరిపడే పులిహారతో బయల్దేరిన ఉమ. ఈ సంభాషణ విన్న గిరి భార్య వంక గర్వంగా చూసేడు 'చూసేవా, నీవు చేసినదంతా మనం తిరిగి తీసుకెళ్ళాల్సిందే' అన్నట్లు. ఇంకా 9గం. కూడా అవలేదని, పది గజాలలో వున్న బస్ స్టాప్ కి కబుర్లు చెప్పుకుంటూ నడుద్దామన్న తమ్ముళ్ళకి, ముందే అలసిపోతే అక్కడ సరదా వుండదంటూ ఉమ, రమ తమ పిల్లలతో బేరమయినా అడకుండా ఆటోలలో ఎక్కి కూర్చున్నారు. 9-30 కి కైలాసగిరి చేరేరు. 'అయ్యో, నా పర్సేదీ, నా మతిమండ, ఇంట్లో మరిచిపోయేను.' అని ఉమ, 'అయ్యో నా పర్స్. మా ఇంటినుండి



మీ ఇంటికి వస్తున్న త్రోవలో పడిపోయి నట్లుంది. నిన్నరాత్రే ఇవాళ రానుపోను ఆటోలు, ఇతర ఖర్చులకని వెయ్యి రూపాయలు పెట్టేను. నాకెంత సిగ్గో తమ్ముడ్ని అడగాలన్నా. అంతకంత అయింది' అని స్వగతం లా అందరికీ వినిపించేలా అంది రమ. ఆటో వాళ్ళు తొందరచేయడంతో గిరి మూడు ఆటోలకి మీటర్ చూసి 450 ఇచ్చేడు. వీళ్ళు వెళ్ళిన 10నిముషాలకి రవి, భార్య వచ్చేరు ఫ్లాస్క్, పెద్ద కారియర్ తో. చుట్టూ వున్న సీనరీలు చూద్దామన్న హరికి, ముందు టిఫిన్ చేద్దామని గిరి తమని లేట్ చేస్తే తిడతాడని, ఏమి తినకుండా బయల్దేరేమని చెప్పేరు. 'సరే కానీండి' అన్నహరిని, చికాగ్గా చూసి, వంట, టిఫిన్ రెండు వండడానికి టైము లేక, భోజనాలకి తెచ్చేమని చెప్పేరు. 'మా మరదలు మమ్మల్ని ఎప్పుడు పస్తు వుంచదులే అంటూ రేఖ తెచ్చిన పాకెట్స్ చనువుగా విప్పి, 'అబ్బో పూరీలే' అంటూ పిల్లలని పిలిచి రేఖ తెచ్చిన అరిటాకులలో తలా 8 పూరీలు చొప్పున పెట్టిచ్చి, తాము తీసుకున్నారు. ఎలాగూ పది గంటలంటే తమ భోజనం వేళే అని చెప్తూ, మర్యాదకు రవి, భార్యకు, గిరి, హరికి, రేఖకు 2 పూరీలు చొప్పున పెట్టి,'మీరంతా టిఫిన్ తిని వచ్చేమన్నారని, పంక్తి భేదం లేకుండా తలకి రెండే ఇస్తున్నామని' చెప్పి ఇచ్చేరు. రవి, భార్య గౌరి మొహమాట పడుతుంటే అప్పటికే ఒళ్ళు మండుతున్న హరి' ఫరవాలేదండీ, వదిన ఒక్కరూ నిన్నటినుండి చేసినవివన్నీ. కనీసం మీకు రుచి తెలియాలికదా' అంటూ బలవంతం చేసి ఇచ్చేడు. రేఖ కిచ్చిన రెండు పూరీలలో కూడా రమ పిల్లలింకా కావాలంటే 'అత్తని అడుగు. తనకెప్పుడు ఆకలి వుండదు' అని 'ఏమమ్మోయ్, మరదలా, నీ కాబోయే అల్లుడికి అత్తగారు చేసిన పూరీ ఇంకా కావాలంట' అని జోక్ లా అంటూ జవాబు కెదురు చూడకుండానే తీసి పిల్లలకి ఇచ్చేసింది. అది చూసిన గౌరి సానుభూతిగా రేఖని చూస్తూ, 'ప్లీజ్, రేఖా, నీవు వట్టి మనిషివి కూడా కావని ఓవల్టిన్ తెచ్చేను' అంటూ బలవంతాన కప్పులో పోసి రేఖచేత ప్రేమతో త్రాగించింది. చూస్తుండగానే 5 నిముషాలలో రేఖ గంటన్నర చేసి తెచ్చిన పూరీలు, కూర, జామ్ మొత్తం ఎగిరిపోయేయి. తినడానికి ఆసక్తి వున్నా, చేసే ఓపిక లేక ఈ అక్కచెల్లెళ్ళిద్దరు ఏనాడూ పూరీల వంటివి చేయరు. పెద్దామెకి లోభం, చిన్నామెకి సుకుమారం. ఖాళీ ఆకులు పారేసి, 'థాంక్స్ అత్తా, ఎన్నాళ్ళయిందో పూరీలు తిని' అని తృప్తిగా లేచేరు. రేఖతో,'మీ అన్నగారికి పూరీలంటే ఎంతో ఇష్టం. చేసి పెట్టాలే కానీ అవలీలగా 12 లాగించేస్తారు. అయితే నూనె ఒంటికి మంచిది కాదని తలపెట్టనెప్పుడు. నాలాగా ఒకటో రెండో తింటే ఫర్వాలేదు.' అంది ఉమ. వెంటనే రమ, ' నువ్వు రెండు తింటే మిగతావన్నీ ఎవరు తిన్నారు? మీ పిల్లలా? అంది కోపంగా. 'అబ్బే, మా పిల్లలు నిలువెత్తు బంగారం పోసినా రెండు కన్నా తినలేరు, ఒట్టు.' అంది ఉమ నిప్పులు కురిపిస్తూ. 'మరయితే వాళ్లయిదుగురికి 10, నీ పిల్లలకి, నీకు నలుగురికి 10 అయితే నేను, నా ఇద్దరు పిల్లలు 80 తిన్నామనా నీ వుద్దేశ్యం?' అని గర్జించింది రమ. పరాయివారు, పెద్దగా పరిచయం లేని రవి, గౌరి తెల్లబోయి చూస్తున్నారన్న ఇంగితమయిన లేకుండా. పరిస్థితి ముదురు తోందని గ్రహించిన తమ్ముళ్ళిద్దరూ 'ఏమిటర్రా పరచికాలలో పడ్డారు. అవి ఎక్కడయిన వుంటాయి కానీ పదండి, బోలెడు చూడవల్సినవి వున్నాయి. ప్రకృతి సౌందర్యాలన్నీ చూసి ఆనందిద్దాం రేఖా, పదరా రవీ' అంటూ గిరి ముందు దారి తీయడంతో అంతా అతన్ని అనుసరించేరు.



కైలాసగిరి నిజంగా పేరుకి తగ్గట్లే ఆర్టిఫీషియల్ మంచుమీద కూర్చున్న గౌరీశంకరులతో మనోహరంగా వుంది. దట్టమయిన, ఆకుపచ్చని పొదలన్నీ రకరకాల మనోహరమయిన ఆకారాలతో మలిచివున్నాయి. నెమళ్లు, హంసలు, చిలకలు మొదలయిన రకరకాల పక్షుల ఆకారాలలో విశాలమయిన, ఆకుపచ్చని పొదరిళ్ళు, వానిలో కూర్చుందుకు సిమెంట్ బెంచీలు, రకరకాల షేప్స్ లో ఫౌంటెన్స్ తో దేవలోకంలోని నందనవనాన్ని తలదన్నుతుంది. కార్తీసకమాసం లోని ఆఖరు ఆదివారం కావటంతో గిరి వాళ్ళలాగే చాలామంది పిక్నిక్ కి వచ్చేరు. ఒకచోట సుమారు 80 మంది పైగా వచ్చి వంటవాళ్ళ చేత వంటలు చేయించుకుంటున్నారు. కమ్మనివాసనలతో నోరూరి, మన సోదరీద్వయం వారివద్దకు చేరేరు. వంటకాలేమిటో తెలుసుకుని, వాళ్ళ భోజనాలయేక మిగిలిన వస్తువులు తాము కొనుక్కుంటా మని, ఫలానా చోట తాము పిక్నిక్ కి వచ్చేమని చెప్పేరు. ఆ యజమాని తమకి ఈ పిక్నిక్స్ సరదా అని , తామంతా ఒకే కుటుంబమని, పైవారి కి అమ్మటానికి హోటల్ వ్యాపారం కాదని చికాగ్గా చెప్పి, వారిద్దరినీ వింతగా చూస్తూ ముఖంతిప్పుకుని వెళ్లిపోయేడు. ఇంత లో వీరిద్దరు ఎవరితోనో మాట్లాడడం చూసిన గిరి మళ్ళీ అక్కలిద్దరూ ఏంపరువు తీస్తున్నారోనని పరుగున చేరేడు. అది చూసిన అక్కలిద్దరూ ఏమి

ఎరగనివారిలా వచ్చేసేరు. మొత్తం మీద ఆ ప్రదేశమంతా తిరిగి, చూడవలసినవన్నీ చూసి, 2గం.ల వరకు తిరిగి, ఆకలి కావడంతో మొదట తాము వచ్చిన ప్రదేశానికి చేరేరంతా. గౌరి తాను తెచ్చిన 3 కప్పుల బియ్యంతో చేసిన పులిహోర అక్కడ పెట్టింది. ఉమ తాను తెచ్చిన అర కప్పు బియ్యం పులిహోర అక్కడ పెట్టి, తాను చక్రపొంగలి, పొంగలి, దద్ధోజనం చేసి తెద్దామనుకున్నానని, కానీ భర్త రాననడంతో తనమూడ్ పాడయి, తను కూడా మానేద్దామనుకున్నానని, కానీ ఆదివారం వుదయం పిల్లలు చిన్నపోయిన ముఖాలతో వుంటే, వచ్చేనని చెప్పింది. క్రితం రోజు మిగిలిన పులిహోర ఇంట్లో ఎందుకు వదిలేయడమని తెచ్చేనంది. అన్నదమ్ములిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. 'రమా, నీవు తెచ్చినవి తియ్యి' అంది ఉమ. అంతవరకు సంచిలో పెట్టిన మూడుగిన్నెల చిన్న కేరియర్ తీసి, తన పసిపిల్లడికి చాలే పప్పు అన్నం ఒక గిన్నెలో, మరో గిన్నెలో 4 పలచని ఇడ్లీ, మూడవ గిన్నెలో పంచదార చల్లిన పూరీలంత సైజ్ రెండు రొట్టెలు తీసింది. బయట కింకా తియ్యకమునుపే ఆకలితో వున్న రమ పిల్లలిద్దరూ మూడు గిన్నెలు లాక్కుని ఖాళీ చేసి, ఆకలేస్తోందని ఏమయినా ఇమ్మని అడగ సాగేరు. ఇక గౌరి తెచ్చిన పులిహోర, ఉమ తెచ్చిన పిడికెడు పులిహోర మిగిలేయి. గిరి తెచ్చిన పెద్ద అరటిపళ్ళు 12 బయట పెట్టేడు. ఏమి చేయాలో తోచని రేఖ కిమ్మనకుండా వుండిపోయింది. ఆ వున్నదానిలో చొరవగా చొరపడి, తన నలుగురి పిల్లలకి గబగబా తినిపించేసింది ఉమ, ఆ చేత్తోనే తాను ఆబగా తినేసింది. తానేమీ అక్కకు తీసిపోనని రమ తినేసింది. ఫైనల్ గా అక్కడ ఉమ రాత్రి చేసిన పట్టెడు పులిహోర మిగిలింది. గిరి, హరి, రేఖ, రవి, గౌరి ఏమి తినకుండా మిగిలేరు. రేఖ తనకే మాత్రం ఆకలి లేదని అరటిపండు మాత్రం తీసుకుంది. గిరి కూతురు, రవి కొడుకు చంటి పిల్లలవటంతో వాళ్ళ బేబీఫుడ్ వాళ్ళకి వేళ ప్రకారం తినిపించేరు రేఖ, గౌరి. గిరి, హరి కూడా తాము తిన్నదే అరగలేదని ససేమిరా వద్దన్నారు. ఆఖరుకు అందరూ తలో అరటిపండు తిని, బీచ్ ప్రోగ్రాం కాన్సెల్ చేసి బయల్దేరాలనుకున్నారు గిరి, రవి. గిరి రవికి గౌరికి బోలెడు సార్లు 'సారీ ' చెప్పి నొచ్చుకున్నాడు. ఉమ, రమ మాత్రం 'నిన్నహరిగాడు వచ్చి వదిన బోలెడు పూరీలు వగైరా చేస్తూందని చెప్పడంతో మళ్ళీ అన్నీ చెల్లవని, తాము చేద్దామనుకున్నవి మానేసేమని, ఈ అభాసు కావటానికి రేఖ బద్ధకం, లోభమే కారణమని, ఆ చేసే పూరీలే మరి కాస్త చేస్తే అవే లంచ్ కి సరిపోనని ' సన్న సన్నగా రేఖని సాధించసాగారు. ఇది విన్న గౌరికి వొళ్ళు మండిపోయింది. వెంటనే ఉండబట్టలేక రేఖని వుద్దేశించినట్లుగా కానీ అందరూ వినేలా, 'అంతా బయల్దేరేముందు కడుపునిండా టిఫిన్ తిని బయల్దేరితే, అక్కలిద్దరూ వట్టిచేతులతో వచ్చినా, నీవు తెచ్చిన వంద పూరీలు, నేను తెచ్చిన కేజి బియ్యం పులిహోర మనందరికీ లంచ్ కి శుభ్రం గా సరిపోయేవి. కానీ రేఖా, మీరు ముగ్గురు, మేమిద్దరం తప్ప మిగతావారెవరు ఇక్కడకు చేరేవరకు ఆకలితోవుండి రావడంచేత ఈ విధంగా అయింది.' అని రమ, ఉమలతో, 'రోజు మీ ఇంట్లో పొద్దున్న 10 వరకు ఏమి తినరేమిటండీ? అరెరె, మీరసలు ఈ విధంగా మొత్తం ఇక్కడే తినడానికి వస్తారంటే, నేను, రేఖ చక్రపొంగలి, పొంగలి, దద్ధోజనం కూడా చేసి తెద్దుము. మా ఇద్దరికీ దేముడి దయవల్ల చేయడం, నలుగురికి కడుపునిండా పెట్టడం చాలా సరదా. అసలు నేను, రేఖ తెద్దామనే అనుకున్నాము కానీ మీరిద్దరూ మరదలు ఒట్టి మనిషి కాదు కనుక ఏమి చేసి తేవద్దని, అంతా మీరిద్దరే తెస్తామని గిరిగారితో



చెప్పేరని, ఆయన మావారితో కూడా చెప్పేరు.' అని రేఖ భయం భయంగా చూపులతోనే వారిస్తున్నా, చల్లగానే చురకలు బాగా వేసింది. అక్కాచెల్లెళ్ళిద్దరు నోరు మూసుకున్నారు. అప్పటికే 3గంటలు దాటడంతో అందరూ లేచేరు. మరొకసారి రవి చేతులు పట్టుకుని గిరి క్షమాపణ చెప్పబోయేడు. కానీ రవి, గౌరి తాము బాగా ఎంజాయ్ చేసేమని, ఇదే మొదటిసారి కైలాసగిరికి రావటమని, తమకి అది చూపించిన గిరికీ ధన్యవాదాలు చెప్పేరు. అక్కడకు దగ్గరలోనే వున్న బంధువులని చూసి ఇంటికి వెళ్లిపోతామని అందరి దగ్గర సెలవు తీసుకుని రవి, గౌరి వెళ్లిపోయేరు.

గిరి రేఖతో, 'సారీ రేఖా, మా అక్కల మాటలు నమ్మి, నిన్న నీవు అంత శ్రమపడ్డందుకు చాలా కేకలేసేను. కానీ నీవు కనుక తేకపోతే అంత పస్తులుండి ఏనాడో ఇళ్ల ముఖం పట్టేవారం.నాకన్నా హరి కూడా నయమే. నిన్ను వెనకేసుకువచ్చేడు. వీళ్ళిలా పరువు తీస్తారనే మాబావలు తప్పించు కున్నారు. అసలి దంతా నీవల్లనే అయింది. మనం, రవి మాత్రమే కుటుంబాలతో వెళ్దామంటే, నీవే మీ వాళ్ళతో అప్పుడు వెళ్ళేమని, యిప్పుడు వీళ్లతో వెళ్దామన్నావు. వదిలిందా ముచ్చట. పద మనము వెళ్దాం. ఆకలి దంచేస్తోంది. నీవు నిన్న గంటలకొద్దీ కూర్చుని చేసినా వంద పూరీలలో మనం తిన్నవి నాలుగంటే నాలుగు. హరీ పద. బస్సుకి వేళయింది'అన్నాడు అక్కల వైపు చూడనయినా చూడకుండా. 'ఇక్కడనుండి డైరెక్ట్ బస్ లేదురా గిరీ. రేఖ అసలే ఒట్టి మనిషి కాదు. అలసట తట్టుకోలేదు కానీ ఆటోల లో మా ఇంటికి వెళ్ళి కాఫీలు త్రాగి వెళ్దురుగానీ' అంది ఉమ. గిరి అసహ్యంగా చూస్తూ,'వద్దులే. తనకంత సుకుమారం లేదుగాని

మా మానాన్ని మమ్మల్ని పోనీ. మీతో బావలెందుకు రాలేదో బాగా అర్థమయింది. రేఖే చెప్తున్నా వినకుండా, '6 నెలల క్రితం మా వాళ్ళతో వెళ్ళేము. ఈసారి మనవాళ్ళతో వెళ్తే సరదాగా వుంటుందంటూ నావెంట పడింది. అలాగే రవి ద్వారా మన పిక్నిక్ ముచ్చట విన్న నా ఫ్రెండ్స్, నేను పిలిచినా రారు. మా రవిగాడు వెళ్ళేముందు ఏమన్నాడో హరిని అడగండి,"ఈతపండిచ్చి తాటిపండు తినేవారని వినటమే కాని ఇవాళ ప్రత్యక్షంగా చూసేంరా నాయనా. ఇవాళ 'అయ్య బాబోయ్, పిక్నిక్' అంటూ భయాన్ని అభినయిం చి ఆట పట్టించివెళ్ళేడు. మీరు రేఖని సాధిస్తోంటే, గౌరి చెప్పినదానికి నేనయితే భూమిలోకి క్రుంగిపోదును' అని ముందుకు నడిచేడు గిరి భార్య, తమ్ముడు వెంట రాగా. వెనకనుంచి ఉమ, రమ,'హరీ, నువ్వు మాతో రారా. మా ఆటోలకి అయిన 300 పట్టుకెళ్లి గిరికి యిద్దువుగాని, శాంతిస్తాడు' అని పిలిచేరు. 'తీసిన పరువు చాలుగానీ, ఆడబ్బుఇవ్వక్కర లేదులే. అన్నట్లు మీ పర్సులు లేవుకాదూ. హరీ, వాళ్ళకిచ్చిరా, బస్ టిక్కెట్స్ కి' అని తమ్ముడి చేతిలో 40 రూపాయలు పెట్టి పంపేడు. ఆ 20 రూపాయలు అందుకుని, 'గిరిగాడి మనసు అమృతమే మాటే పెళుసు గాని.' అనుకుంటూ నిష్క్రమించేరు పిల్లలతో సహా ఉమ, రమలు. ఇల్లు చేరగానే గిరి భార్యని రాత్రికేమి వండవద్దని, ఫ్రెష్ ఆవగానే హోటల్ కి వెళ్ళి డిన్నర్ ఇవాళ కాస్త తొందరగా చేద్దామని హెచ్చరించేడు. భార్య మీద అంతులేని ప్రేమ పొంగి పొర్లుకురాగా, ఇటువంటి అమాయకురాలు, ప్రేమమూర్తి అయిన భార్యని ప్రసాదించిన దేముడికి మనసులోనే నమోవాక్కలు అర్పించుకున్నాడు.

---



## తెలుగింగ్లీషులో...



తొలిసారిగా క్లాసులోకి అడుగు పెట్టిన ఇంగ్లీషు టీచర్ డానియల్, "ఒక్కొక్కరూ నిలబడి ఇంటి పేరుతో సహా ఇంగ్లీషులో పరిచయం చేసుకోండి," అన్నాడు.

"మై నేమ్ ఈజ్ లిటిల్ ఫాక్స్, మై ఫాదర్స్ నేమ్ ఈజ్ బిగ్ ఫాక్స్," చెప్పాడో విద్యార్థి.

"అవేం పేర్లు?" ఆశ్చర్యపోయాడు డానియల్.

"అవున్సార్. నా పేరు చిన్నా, మా నాన్న పేరు పెద్దయ్య, మా ఇంటి పేరు నక్క," వివరించాడు విద్యార్థి.

mayuri
INDIAN CUISINE
BELLEVUE 425-641-4442
BOTHELL 425-481-6900

mayuri
FOODS
REDMOND 425-861-3800
BOTHELL 425-483-3000
ISSAQUAH 425-313-1983

mayuri
VIDEO
REDMOND 425-881-6925

mayuri
CHAT & SWEETS
REDMOND 425-881-6284

mayuri
BAKERY
REDMOND 425-881-6284

mayuri
TRAVEL
REDMOND 425-881-4202

mayuri
GIFTS
REDMOND 425-881-6925

mayuri
FAMILY
OF
BUSINESSES

THANK-YOU FOR YOUR CONTINUOUS PATRONAGE TO OUR FAMILY OF BUSINESSES

2560 152ND Ave. NE, Suite G - Redmond, WA 98052


mayuri
షడ్రుచులలోని తీపి నవరసాలోని సంతోషం  మీ సొంతం కావాలని
కోరుకుంటూ   మీకు మరియు మీ కుంటుంబ సభ్యులందరికీ
మయూరి నుండి శ్రీ నందననామ  సంవత్సర ఉగాది శుభాకాంక్షలు .
రుచికి సుచికి మరియు ఆత్మీయతకు  ఎల్లపుడు మీ మయూరి కే
MAYURI FOODS | REDMOND
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.861.3800
MAYURI FOODS | BOTHELL
20611 BOTHELL-EVERETT HWY
BOTHELL, WA 98012
425.481.6900
MAYURI FOODS | ISSAQUAH
710 NW GILMAN BLVD
ISSAQUAH, WA 98027
425.313.1983
MAYURI INDIAN CUISINE | BELLEVUE
15400 NE 20TH STREET
BELLEVUE WA 98007
425.641.4442
MAYURI INDIAN CUISINE | BOTHELL
20611 BOTHELL-EVERETT HWY
BOTHELL, WA 98012
425.481.6900
MAYURI BAKERY, SWEETS & CHAT
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.81.6284
MAYURI VIDEOS
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.881.6925
WWW.MAYURISEATTLE.COM | WWW.MAYURIFAMILY.COM | WWW.MAYURIBAKERY.COM

# WATS HISTORY

**Contributions from past board members & WATS Volunteers** [Abridged version]

*Disclaimer: We tried to be as objective as possible, without attributing names while depicting history of Telugu people; any omissions/incorrect details are entirely unintentional.*

WATS ని మొదలు పెట్టి 10 సంవత్సరాలు అయిన సందర్భంలో మన తెలుగు వారి జ్ఞాపకాలను, మధుర స్మృతులను వెతుక్కొంటూ చేస్తున్న ఒక చిన్న ప్రయాణం....

వాషింగ్టన్ తెలుగు సమితి అనే సంస్థ ప్రారంభించటానికి చాలా సంవత్సరాల ముందు తెలుగు వారు సియాటల్ను తమ నివాస స్థలంగా ఎంచుకున్నారు. ఆ కాలంలో కొన్ని కొన్ని కుటుంబాలు స్నేహితుల ఇళ్ళలో కలిసి మన పండుగులను జరుపుకొనేవారు. అలా జరుపుకొన్న సంబరాలలో మొట్ట మొదటి ఉగాది పండుగ 1982 సంవత్సరంలో నిర్వహించారు. ఆలా 10-15 కుటుంబాలు సంక్రాంతి, ఉగాది, దసరా, మరియు దీపావళి పండుగలు ప్రతి సంవత్సరము జరుపుకొంటూ, 1986 వ సంవత్సరంలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ప్రోగ్రాములు ప్రవేశ పెట్టారు. 1993 సంవత్సరములో జరిగిన ఉగాది పండుగకు 200 మండి విచ్చేసి విజయవంతం చేశారు. అప్పటి నుండి తెలుగు వారి సమైక్యత ప్రతి సంవత్సరము పెరుగుతూ వచ్చింది. 1994 లో తెలుగు, కన్నడ వాళ్ళు కలిసి చేసుకొన్న ఉగాది పండుగలో దాదాపుగా 600 మంది విచ్చేసి భారీ ఎత్తున జయప్రదం చేశారు. అలా ఇంకొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత 2002 సంవత్సరంలో WATS అనే సంస్థను ఏర్పాటు చేసి తెలుగు వారికి ఒక గుర్తింపును తీసుకొచ్చారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో శ్రమ పడిన తెలుగు వారి ఆదరణ, ప్రోత్సాహం మూలంగానే ఈనాడు మనం WATS అనే మన సంస్థ ద్వారా ఈనాటి యువతీ యువకులకు తెలుగు వారి సంస్కృతిని పంచి పెడుతున్నాము. అప్పటినుండి కృషి చేసి తెలుగు వారి గుర్తింపు కోసం శ్రమ పడ్డ పెద్దలందరికీ ఇవే మా నమస్సులు.

ఏ పండుగ అయినా WATS నిర్వాహణలో జరపాలి అంటే దానికి, నిర్వాహక వర్గముతో పాటు దాదాపుగా 10-20 మంది స్వచ్ఛంధంగా పని చేసి విజయవంతం చేయాలి. గత పది సంవత్సరాలుగా మనకు సహకరించిన స్వచ్ఛంధ సేవకులందరికి ఇవే మా కృతజ్ఞతలు.

నిర్వాహక వర్గ కార్యకర్తలు, వారి జ్ఞాపకాలు ... (తరువాత పేజీలో)

## ఇజ్జత్ కా సవాల్



నెహ్రూ జూలాజికల్ పార్కులో -

"ఎందుకు తమ్మీ గట్ల నారాజుగున్నవ్. పానం బాగలేదా?" ఎలుగుబంటి అడిగింది.

"పానం బాగనే ఉందన్నా. దిల్ ఖరాబుగున్నది" చెప్పింది పెద్దపులి.

"సమజయెటట్లు చెప్పరాదె?"

"గీ మనుషులతోన పరేషాన్‌గున్నదే! పొద్దుగాల ఎవడో నన్ను ఉత్తగ సూసిపోకుండ, ఆని బిడ్డ లొల్లివెడ్తుంటే నా దిక్కు సూపుకుంట 'అగో పెద్ద 'పిల్లి'కి పట్టిస్తా' అని నా లవ్వర్ ముంగట నా ఇజ్జత్ దీసిండు. గీ బోను అడ్డం లేకుంటే ఆని పని పడుతుంటి," పళ్ళు పటపట కొరికింది పులి.

# 2002

| అధ్యక్షులు (President) | శేష్ మండలిక |
|---|---|
| ఉపాధ్యక్షులు (Vice President) | మూర్తి గొర్తి |
| కోశాధికారి (Treasurer) | నవీన్ గోలి |
| కార్యదర్శి (General Secretary) | చంద్ర శేఖర్ రెంటచింతల |
| సహా కార్యదర్శి (Joint Secretary) | నర్సి నాగంపల్లి |
| వెబ్ మాస్టర్ (Web Master) | శైలజ తల్లంరాజు |

**From: Sesh Mandalika Date: 03-31-2012**

Subject: Message on the occasion of 10 years of completing WATS formation

